

WWW.VIJAYAKERATAM.COM

RNI: APTEL/2010/34724

తెలుగు దినపత్రిక

విజయకెరటం

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY



సెప్టెంబర్ 17 గురువారం 2026 | సంపుటి : 18 | సంచిక : 224 | పేజీలు : 4 | వెల రూ. 1.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

THURSDAY SEPTEMBER 17 2026 | VOL:18 | ISSUE: 224 | PAGES:4 | Rs. 1:00 | EDITOR:MD. MaKsood Ahmed

ఓటుకు నోటు కేసు.. రేవంత్ రెడ్డి, సండ్ర పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ

పిటిషన్లపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం

ఈ అంశంపై విచారణ జరిపే పరిధి ఏసీబీకి లేదన్న పిటిషనర్ల తరపు లాయర్లు

నాటి నిబంధనల ప్రకారం ఈ అంశాన్ని ఎన్నికల ప్రక్రియగానే చూడాలని వాదన



తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసుపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం (జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనా) విచారణ జరిపింది. తమపై నమోదైన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు చట్టపరంగా చెల్లదని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారం ముమ్మాటికీ ప్రజాప్రాతినిధ్య/ఎన్నికల నిబంధనలకు సంబంధించిందని, దీనిపై దర్యాప్తు చేసే అధికారిక పరిధి ఏసీబీకి లేదని స్పష్టం చేశారు. 2015లో కేసు నమోదైన నాటికి అమల్లో ఉన్న చట్టాలను ప్రస్తావిస్తూ... నాటి నిబంధనల ప్రకారం లంచం ఇవ్వడం/తీసుకోవడం అనే ప్రక్రియను ఎన్నికల కేసుగా చూడాలి తప్ప, అవినీతి నిరోధక చట్టం కింద నేరంగా పరిగణించలేమని న్యాయవాదులు వాదించారు. గతంలో ఈ కేసును సమగ్రంగా విచారించిన ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి పదవీ విరమణ చేయడంతో, ప్రస్తుత నూతన త్రిసభ్య ధర్మాసనం విచారణను మొదటి నుంచి చేపట్టింది. ఇరుపక్షాల ప్రాథమిక వాదనలను విన్న ధర్మాసనం, తదుపరి తుది విచారణ తేదీని త్వరలోనే సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ద్వారా ఖరారు చేయనున్నట్లు వెల్లడించింది.

భారత్‌తో న్యూజిలాండ్ భారీ డీల్.. 95 శాతం ఎగుమతులపై సుంకాల తగ్గింపు!

న్యూజిలాండ్ పార్లమెంట్‌లో ఎఫ్‌టీఏ బిల్లుకు ఆమోదం

57 శాతం ఎగుమతులకు వెంటనే సుంకం మినహాయింపు

పూర్తిస్థాయిలో 95 శాతం ఎగుమతులకు సుంకాల తగ్గింపు

కివీ పరిశ్రమకు 125 మిలియన్ న్యూజిలాండ్ డాలర్ల వరకు ఆదా

ఈ ఏడాది చివర్లో అమల్లోకి ఎఫ్‌టీఏ



భారత్–న్యూజిలాండ్ మధ్య వాణిజ్య సంబంధాల్లో కీలక ముందడుగు పడింది. ఇరు దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) అమలుకు అవసరమైన బిల్లును న్యూజిలాండ్ పార్లమెంట్ ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 93 మంది ఎంపీలు ఓటేయగా.. 29 మంది వ్యతిరేకించారు. ఒప్పందం అమల్లోకి వచ్చిన వెంటనే న్యూజిలాండ్ నుంచి భారత్‌కు వెళ్లే ఎగుమతుల్లో 57 శాతానికి సుంకం ఉండదు. పూర్తిస్థాయిలో అమలు జరిగితే 95 శాతం ఎగుమతులపై సుంకాలు పూర్తిగా తొలగిపోవడం లేదా భారీగా తగ్గడం జరుగుతుంది. దీంతో భారత మార్కెట్‌లో న్యూజిలాండ్ ఉత్పత్తులకు మరింత అవకాశం దక్కనుంది.కివీ పండ్ల పరిశ్రమకు ఈ ఒప్పందం భారీ ఊరటనివ్వనుంది. వచ్చే ఐదేళ్లలో సుంకాల రూపంలో సుమారు 125 మిలియన్ న్యూజిలాండ్ డాలర్లు ఆదా అవుతాయని అంచనా. సరిహద్దుల్లో సరకుల తనిఖీ, క్లియరెన్స్ ప్రక్రియ కూడా వేగవంతం కానుంది.భారత్‌లో పెరుగుతున్న మధ్యతరగతి.. న్యూజిలాండ్ ఎగుమతిదారులకు పెద్ద మార్కెట్‌గా మారుతోందని ఆ దేశ వాణిజ్య, పెట్టుబడుల మంత్రి టాడ్ మెక్లే చెప్పారు. ఆహారం, టెక్నాలజీ, విద్య, పర్యాటకం, ప్రొఫెషనల్ సర్వీసెస్‌కు భారత్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను న్యూజిలాండ్ కంపెనీలు ఉపయోగించుకోవచ్చని తెలిపారు.ఇరు దేశాల ఆమోద ప్రక్రియలు పూర్తయిన తర్వాత ఎఫ్‌టీఏ అమల్లోకి వస్తుంది. ఈ ఏడాది చివర్లోనే ఒప్పందం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని మెక్లే చెప్పారు. 2030 నాటికి భారత్–న్యూజిలాండ్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యానికి ఈ ఒప్పందం ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. వెస్ట్‌పాక్ ఇన్‌స్టిట్యూషనల్ బ్యాంక్ ఇటీవల ఇచ్చిన నివేదికలోనూ భారత్ వృద్ధి అవకాశాలను ప్రస్తావించింది. ఎఫ్‌టీఏ వల్ల వచ్చే పదేళ్లలో న్యూజిలాండ్ జీడీపీకి దాదాపు 0.1 శాతం అదనపు వృద్ధి రావచ్చని అంచనా వేసింది.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు: శ్రీధర్ బాబు

రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ మధ్య పూర్తి సమన్వయం ఉందన్న శ్రీధర్ బాబు

రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ గెలుస్తుందని వ్యాఖ్య

అసెంబ్లీని సుదీర్ఘంగా నిర్వహించడం బీఆర్ఎస్ నేతలకు నచ్చదని విమర్శ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.



'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు

పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్ఓసీ ఆరోపణ

గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు

22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి

47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి



మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని,

(మిగతా 2వ పేజీలో..)

అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని సవాల్

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఎదురుదాడి

గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని కవిత విమర్శ

ముఖ్యమంత్రిపై తమకు నమ్మకం లేదని వ్యాఖ్య

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ



(మిగతా 2వ పేజీలో..)

లండన్ 'ది షార్డ్' వద్ద సీఎం విజయ్ ఈవెంట్ రద్దు... తీవ్ర నిరాశలో అభిమానులు

లండన్ లో ఉన్న విజయ్ ని చూసేందుకు వేచిచూసిన వందలాది మంది అభిమానులు

భద్రతా కారణాలతో కార్యక్రమాన్ని రద్దు చేసిన లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు

ఈరోజు భారత్ కు తిరిగి రానున్న విజయ్

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ని చూసేందుకు లండన్‌లోని అత్యంత ఎత్తైన భవనం 'ది షార్డ్' వద్ద నిన్న వందలాది మంది అభిమానులు భారీగా గుమిగూడారు. అయితే, అత్యధిక జనసందోహం కారణంగా భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు హెచ్చరించడంతో ఆ కార్యక్రమాన్ని నిర్వాహకులు రద్దు చేశారు. గంటల తరబడి వరుసల్లో వేచి ఉన్న అభిమానులకు ఈ నిర్ణయం తీవ్ర నిరాశను మిగిల్చింది."శాంతిభద్రతలు, ప్రజా భద్రత దృష్ట్యా ముందస్తు అనుమతి లభించకపోవడంతో ఈ కార్యక్రమాన్ని

(మిగతా 2వ పేజీలో..)





విజయకేరళం
తెలుగు దినపత్రిక

02 జనరల్ న్యూస్

సం పా ద కీయం

ఆర్ఎస్ఎస్ అంతర్జాతీయ ప్రచారానికి దక్షిణాసియా ప్రవాసుల ప్రతిఘటన

కలరవ్ జోషి

లండన్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టు దక్షిణాసియా ప్రవాస సమూహాల నుంచి వ్యతిరేకత తీవ్రం కావడంతో మోహన్ భగవత్ లండన్ కార్యక్రమాన్ని గోప్యంగా నిర్వహించాల్సి వచ్చింది. చివరకు ఆయన పాల్గొన్న ఆఖరి కార్యక్రమం వేదిక వెలుపల కూడా నిరసనలు చోటుచేసుకున్నాయి. లండన్: ఇటీవల ముగిసిన మోహన్ భగవత్ అంతర్జాతీయ పర్యటనను ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విస్తృతంగా ప్రచారం చేశారు. భారత్, హిందూ సమాజం, ఆర్ఎస్ఎస్‌పై సానుకూలమైన, వాస్తవాధారిత దృక్పథాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటడం, ఆ సంస్థపై నెలకొన్న అపోహలను తొలగించడం ఈ అంతర్జాతీయ ప్రచార కార్యక్రమం లక్ష్యమని ఆర్ఎస్ఎస్ పేర్కొంది. అయితే ఈ పర్యటన చివరి మజిలీ అయిన లండన్ పర్యటన మాత్రం గోప్యత, రాజకీయ విమర్శలు, కార్యక్రమానికి అంతరాయం వంటి పరిణామాల మధ్య ముగిసింది. ఈ పరిణామం ఆర్ఎస్ఎస్‌కు మిత్రుల కంటే విమర్శకులు, వ్యతిరేకులను ఐక్యం చేసే పరిస్థితిని తెచ్చిపెట్టిందని హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్ యూకే (HfHR UK) సభ్యుడు రాజీవ్ సిన్హా వ్యాఖ్యానించారు.భగవత్ అమెరికా, కెనడా నుంచి బ్రిటన్ వరకు వెంటాడిన ప్రగతిశీల దక్షిణాసియా, హిందూ సంస్థల తీవ్ర ప్రతిఘటన ఆర్ఎస్ఎస్ ప్రపంచవ్యాప్తంగా ఎంతో జాగ్రత్తగా నిర్మించుకున్న ప్రతిష్ఠను గట్టి దెబ్బతీసింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి సిద్ధాంతపరమైన మూల సంస్థగా పరిగణించబడుతున్న ఈ అర్ధసైనిక సంస్థ, హిందూత్వ జాతీయవాదాన్ని అమలినమైనదని, సమ్మిళితమైనదని చూపించే ప్రయత్నాలకు ఒక పరిమితి ఉందనే విషయాన్ని ఈ పరిణామాలు బహిర్గతం చేశాయి. "ప్రపంచమంతా ఒకే కుటుంబం", ఐక్యత వంటి నినాదాలను ముందుకు తెచ్చి భారతీయ ప్రవాస సమాజాన్ని ఆకట్టుకునే ప్రయత్నాల మాటున ఉన్న తీవ్ర మితవాద రాజకీయాలను కప్పిపుచ్చుతూ హిందూత్వ జాతీయవాదానికి అంతర్జాతీయంగా ఆమోదయోగ్యమైన రూపాన్ని కల్పించాలన్న ఆర్ఎస్ఎస్ ప్రయత్నాలకు ఇప్పుడు ఎదురు దెబ్బ తగులుతున్నై ఈ ప్రతిఘటన స్పష్టం చేసింది. 'మోహన్ భగవత్, నేను హిందువును---నువ్వు ఫాసిస్టువి!" నిజమైన హిందువులు మూకదాడులకు పాల్పడరు! అంటూ వారు నినదించారు.మరో వీడియోలో సింహా ఆందోళనకారులను ఉద్దేశించి మాకు న్యాయం దక్కకపోతే మీకు శాంతి ఉండదు అంటూ నినదించడం వినిపిస్తుంది. భగవత్ కార్యక్రమం జరిగిన హోటల్ వెలుపల చోటుచేసుకున్న ఈ నిరసన ఆయన పర్యటనకు ఎదురైన తీవ్ర వ్యతిరేకతను స్పష్టంగా చాటిచెప్పింది.ఈ నిరసన కార్యాచరణ మొదట ఒక చిన్నస్థాయి పికెటింగ్ గా ప్రారంభమైందని సింహా తెలిపారు. ఇతర నిరసనకారులతో కలిసి తానే దీనికి ప్రాథమికంగా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.సుమారు రెండు గంటలపాటు సాగిన ఈ నిరసన భగవత్‌ను కలవరపాటుకు గురిచేసిందని, కార్యక్రమ నిర్వాహకులను తీవ్ర అవమానానికి గురిచేసిందని సింహా అన్నారు. నిరసన తీవ్రతతో కార్యక్రమాన్ని నిర్ణయించిన సమయానికి ముందే ముగించాల్సి వచ్చిందని, హోజరైన కొందరిని పోలీసులు సాయంతో బయటకు తీసుకెళ్లారని తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో వారిలో కొందరు తమ ముఖాలను కప్పుకున్నారని ఆయన చెప్పారు.భగవత్ తన ప్రసంగంలో మాత్రం మరింత సయోధ్యపూర్వకమైన మాటలు చెప్పారు. హిందువుగా ఉండటం అంటే కేవలం ఒక మతానికి చెందిన వ్యక్తిగా ఉండటం కాదని అన్ని రకాల వైవిధ్యాలను గౌరవించి, స్వీకరించే స్వభావాన్ని కలిగి ఉండటం అని ఆయన అన్నారు. ఐక్యతకు అందరూ ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని కూడా స్పష్టం చేశారు. కానీ భగవత్ మాటలను ఆయన సారథ్యంలోని ఆర్ఎస్ఎస్‌నే సిద్ధాంత మూలంగా భావించే పరివార్ సంస్థలు, కార్యకర్తలు నిజంగా పాటిస్తున్నారా? లేక భగవత్ చెప్పే వైవిధ్యంలో ఐక్యత అనేది ప్రసంగాలకే పరిమితమైన మాటనా? భగవత్ అట్లాంటిక్ దాటి సాగించిన ఈ పర్యటన కొనసాగుతున్న సమయంలోనే న్యూ ఇండియా లో చోటుచేసుకున్న ఇటీవలి పరిణామాలు చూస్తే అవి ఇంకా బయటపడాల్సిన విస్తృత వాస్తవంలో కేవలం ఆవగింజంత మాత్రమే అని స్పష్టమవుతోంది.బయటపడిన ఆర్ఎస్ఎస్ సద్భావన పర్యటన అసలు పరిమితులు సెప్టెంబర్ 2న అమెరికా, కెనడా పర్యటనలను ముగించుకుని భగవత్ లండన్ చేరుకున్నారు. అయితే ఆయన పర్యటనలో చివరి దశకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను మాత్రం బహిరంగంగా ప్రకటించకుండా కట్టుదిట్టమైన గోప్యతను పాటించారు అని సింహా తెలిపారు. తుది కార్యక్రమం ఎక్కడ నిర్వహించబోతున్నారన్న విషయాన్ని ఆహ్వానితుల నుంచి కూడా చివరి క్షణం వరకు దాచిపెట్టారని ఆయన చెప్పారు. కార్యక్రమం ప్రారంభానికి కేవలం ఐదు గంటల ముందు మాత్రమే దాని వేదిక వివరాలను ఆహ్వానితులకు వెల్లడించారని సింహా తెలిపారు. ఇది భగవత్ అమెరికా పర్యటనలో ప్రధాన ఘట్టంగా నిలిచిన న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్ కార్యక్రమానికి పూర్తి భిన్నమైన పరిణామం. ఆ కార్యక్రమాన్ని భారీ ప్రచారంతో, విస్తృత ఏర్పాట్లతో ఘనంగా నిర్వహించారు. అయితే భగవత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఆయన నాయకత్వంపై తీవ్ర విమర్శలు, ఘర్షణాత్మక చర్చలు, తీవ్ర వ్యతిరేకత చెలరేగడంతో అది పెద్ద వివాదానికి కేంద్రబిందువుగా మారింది. చివరికి ఒక సద్భావన పర్యటన అనేది గోప్యతపై కాకుండా పరదర్ధకాయాపై ఆధారపడి ఉంటుంది. దాని ఉద్దేశ్యం సంభాషణే అయితే వేదికను ఎందుకు రహస్యంగా ఉంచారని వార్తలు వచ్చాయి. ఈ పెరుగుతున్న గోప్యతను సిన్హ బిక్కు బిక్కు మంటూ వేసే ముందడుగుగా అభివర్ణించారు. యూరప్‌లోనే అత్యంత పురాతన గురుద్వారాగా పేరున్న షెపర్డ్స్ బుష్‌లోని ఖాల్సా జాథా బ్రిటిష్ ఐల్స్ గురుద్వారాకు భగవత్ రాకపైనా ప్రగతిశీల సిక్కు సమాజం నుంచి తీవ్రమైన ప్రతిఘటన వ్యక్తమైంది. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం, దాని కార్యకలాపాలపై తమకు ఎప్పటినుంచో తీవ్ర అభ్యంతరాలు, ఆందోళనలు ఉన్నాయని పేర్కొంటూ సిక్ ఫెడరేషన్ యూకే కూడా భగవత్ పర్యటనను వ్యతిరేకించింది. అంటే భగవత్ చెప్పే సద్భావన, ఐక్యత సందేశానికి ఆచరణలో ఎదురవుతున్న స్పందన అంత సులభంగా లేదనే విషయం ఈ వ్యతిరేకత మరోసారి స్పష్టం చేసింది. ఒక వ్యక్తి ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా నిశ్శబ్దంగా గురుద్వారాకు వచ్చి గౌరవం సమర్పించుకోవడం వేరు. ఒక రాజకీయ సంస్థ తనకు అనుకూలమైన ప్రజా ప్రతిష్ఠను నిర్మించుకునేందుకు ముందస్తు ప్రణాళికతో చేపట్టే ప్రచార కార్యక్రమానికి గురుద్వారాను కేవలం వేదికగా, ఫొటోలకు నేపథ్యంగా మార్చడం వేరు అని సిఖ్ ఫెడరేషన్ స్పష్టం చేసింది. ఈ రెండింటి మధ్య ఉన్న కీలకమైన తేడాను విస్మరించలేమని పేర్కొంది. ఈ తేడానే భగవత్ చేపట్టిన సద్భావన ప్రచార పర్యటన వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని నేరుగా ప్రశ్నించే కీలక అంశంగా మారింది. మతాల మధ్య గోడలు అడ్డుకున్న దక్షిణాసియా ఐక్య ప్రతిఘటన భగవత్ పర్యటన ఆయనకు అనుకూలంగానూ, వ్యతిరేకంగానూ ప్రవాస భారతీయ సమూహాలను కదిలించింది. కానీ ఈ విభజనే ప్రవాస భారతీయులందరి తరఫున మాట్లాడే ఏకైక ప్రతినిధిగా ఆర్ఎస్ఎస్ తనను తాను నిలబెట్టుకునే ప్రయత్నాన్ని బట్టబయలు చేసింది. విదేశాల్లోని భారతీయ సమాజం మొత్తం ఒకే గొంతుక కాదని ఆర్ఎస్ఎస్ చెప్పే ఏకైక భారతీయ స్వరం అన్నది వాస్తవం కాదని ఈ పరిణామం స్పష్టం చేసింది. హిందూ, ముస్లిం, సిక్కు, అణగారిన కులాల గొంతుకలను కలుపుకుంటూ భారతీయ ప్రవాస సమాజంలో రూపుదిద్దుకుంటున్న విస్తృత కూటమి భగవత్ ఉనికినే ప్రశ్నిస్తూ ప్రతిఘటనకు దిగింది. ఈ ఐక్యత హిందూత్వ జాతీయవాదం విదేశాల్లో పదేపదే ఉపయోగించుకునే ఒక కీలక రాజకీయ కవచానికే చిలిక తెచ్చింది. ఆర్ఎస్ఎస్‌ను విమర్శించడం అంటే హిందువులను వ్యతిరేకించడం అన్న ప్రచారాన్ని ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా నిలిచిన ఈ స్వరాలు హిందువులకు వ్యతిరేకమైనవి కావు. హిందువుల పేరుతో ఆర్ఎస్ఎస్ తన రాజకీయ సిద్ధాంతాన్ని సమర్థించుకునే హక్కును ప్రశ్నిస్తున్న స్వరాలు. ఇదే తేడా భగవత్ సద్భావన పర్యటనకు ఎదురైన ప్రతిఘటనలోని అసలు రాజకీయ సందేశం. సెప్టెంబర్ 6న బ్రిటన్ పార్లమెంట్ వెలుపల భగవత్ పర్యటనకు వ్యతిరేకంగా తొలుత ఒక పెద్ద నిరసన ప్రదర్శన జరిగింది. సౌత్ ఏషియా సాలిడారిటీ గ్రూప్, ఇండియన్ వర్కర్స్ అసోసియేషన్ (గ్రేట్ బ్రిటన్), హిందూస్ ఫర్ హ్యూమన్ రైట్స్ యూకే, యూకే ఇండియన్ ముస్లిం కౌన్సిల్, ఇండియా లేబర్ సాలిడారిటీ తదితర ఉద్యమ సంస్థలు ఈ ప్రదర్శనను సంయుక్తంగా నిర్వహించాయి. ఆ తరవాత సెప్టెంబర్ 7న భగవత్ కార్యక్రమం జరుగుతున్న బెంట్లీ హోటల్ వెలుపల కూడా నిరసన వ్యక్తమైంది. అంటే పార్లమెంట్ ఎదుట ప్రారంభమైన విస్తృత నిరసన మరుసటి రోజు భగవత్ కార్యక్రమం జరిగిన ప్రదేశం వరకూ కొనసాగింది. వివిధ మతాలు, సామాజిక వర్గాలు, రాజకీయ-ఉద్యమ సంస్థలు కలిసి సాగించిన ఈ నిరసనల వరంపర భగవత్ పర్యటనకు ఎదురైన ప్రతిఘటన ఎంత విస్తృతంగా ఉందో వెల్లడించింది. ప్లకార్డులపై ఫాసిజానికి వ్యతిరేకంగా ప్రవాసులంతా ఒక్కటే", "2002 గుజరాత్ మారణహోమాన్ని ఎన్నటికీ మర్చిపోవద్దు వంటి నినాదాలు దర్శనమిచ్చాయి. నిరసనకారులు లండన్ మేయర్ సర్ సాదిక్ ఖాన్ సహా బ్రిటిష్ అధికారుల మౌనాన్ని తీవ్రంగా ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్ వంటి సంస్థకు వేదిక కల్పించే విషయంలో బ్రిటిష్ అధికారులు మౌనం వహించడం, వారి ప్రకటిత ప్రజాస్వామ్య విలువలు, మానవ హక్కుల పట్ల నిబద్ధతపై కూడా ప్రశ్నలు లేవనెత్తిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ నిర్వహించనున్న కార్యక్రమానికి గ్రేటర్ లండన్ అథారిటీ ఎలాంటి వేదికను కేటాయించకూడదని కోరుతూ 20 సంస్థలు మేయర్ ఖాన్‌కు లేఖ రాశాయి. ఈ సంస్థలు ఆర్ఎస్ఎస్‌ను యూరోపియన్ ఫాసిజం నుంచి స్పష్టమైన స్ఫూర్తి పొందిన నియంతృత్వ, సైనికవాద సంస్థ గా అభివర్ణించాయి. బ్రిటన్ బహుళసాంస్కృతిక స్వరూపాన్ని, వివిధ మతాలు--సమాజాలు కలిసి జీవించే ప్రజాస్వామ్య వాతావరణాన్ని కాపాడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. అంతేకాక భగవత్ బ్రిటన్‌లో ఉండటం చట్టపరంగా ఆయనను దేశంలోకి అనుమతించకుండా మినహాయించే స్థాయికి వస్తుందా లేదా అనే అంశాన్ని హోం ఆఫీస్‌తో సంప్రదించి పరిశీలించాలని కూడా ఆ సంస్థలు లండన్ మేయర్‌ను కోరాయి. విదేశాంగ కార్యాలయానికి రాసిన లేఖలో ఈ సంస్థలు మరో కీలక ఆరోపణను కూడా చేశాయి. భగవత్ పర్యటన బ్రిటన్‌లోని ఆయన మద్దతుదారుల సహకారంతో, ప్రజల్లోకి వెళ్లి అనుకూలతను సంపాదించుకునేందుకు చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగం అని పేర్కొన్నాయి.

'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి)

అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు.అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు.22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

లండన్ 'ది షార్డ్' వద్ద సీఎం విజయ్ ఈవెంట్ రద్దు... తీవ్ర నిరాశలో అభిమానులు

మొదటి పేజీ తరువాయి)

రద్దు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి బృందానికి చెందిన ప్రతినిధి మైక్‌లో ప్రకటించారు. "తమిళనాడులో చూసే జనసందోహంతో పోలిస్తే ఇది చాలా తక్కువే అయినప్పటికీ, భద్రత పరంగా పోలీసుల నిర్ణయం సహేతుకమైనదే. కానీ గంటల తరబడి హోటల్ బయట వేచి ఉన్న అభిమానులకు నిరాశ తప్పలేదు" అని ఒక యువ అభిమాని పేర్కొన్నారు. మరోవైపు, తమిళనాడును ఆసియాలోనే అధునాతన తయారీ, సాంకేతిక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా విజయ్ నేతృత్వంలోని బృందం బ్రిటన్ పర్యటన చేపట్టింది. ఈ పర్యటనలో భాగంగా రూ. 12,300 కోట్ల విలువైన ఒప్పందాలపై సంతకాలు జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 9,400 కంటే ఎక్కువ ఉన్నత స్థాయి ఉద్యోగాలు లభించనున్నాయనే అంచనాలు ఉన్నాయి. తన యూకే పర్యటనను ముగించుకుని విజయ్ ఈరోజు భారత్‌కు చేరుకోనున్నారు.

అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

మొదటి పేజీ తరువాయి)

సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు.ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు. కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు.'గుంపు మేస్త్రీ - గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.

తిరుమలలో కొత్త శకం.. మ్యూజియం నుంచి యాప్ వరకు సీఎం చంద్రబాబు ప్రారంభోత్సవాలు

తిరుమలలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు


శ్రీ వేంకటేశ్వర మ్యూజియంను ప్రారంభించనున్న సీఎం

భక్తుల భద్రత కోసం ఎల్ఐసీతో కలిసి గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం

పర్యావరణ పరిరక్షణకు 32 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

యాత్రికుల వసతి కోసం అందుబాటులోకి 'నందకం' యాప్





సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో చేపట్టిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను నేడు ప్రారంభించనున్నారు. భక్తుల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను అందుబాటులోకి తెనున్నారు.ఇందులో భాగంగా శ్రీవారి విశేషాలు, తిరుమల విశిష్టతను భక్తులకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర మ్యూజియంను సీఎం ప్రారంభించనున్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో, 4 అంతస్తులతో నిర్మించిన ఈ మ్యూజియంలో 14 గ్యాలరీలు, 8,000కు పైగా ప్రదర్శనలు ఉన్నాయి. దీంతో పాటు తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎల్ఐసీతో కలిసి టీటీడీ తీసుకొచ్చిన గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా ఆయన ప్రారంభించనున్నారు.దర్శనం కోసం గంటల తరబడి వేచి ఉండే భక్తుల కోసం 'తిరుమల హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1లో ఇమ్మెర్సివ్ థియేటర్‌తో పాటు లైవ్ మెడిటేషన్ కార్యక్రమాలను ఇందులో ప్రసారం చేయనున్నారు. యాత్రికుల వసతి గదుల కోసం రూపొందించిన 'నందకం యాప్'ను కూడా ముఖ్యమంత్రి లాంచ్ చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ తిరుమల ఘాట్ రోడ్లలో నడిపేందుకు 32 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి రానున్నాయి. రిలయన్స్ సంస్థ 25 బస్సులు, భారత్ బయోటెక్ 7 బస్సులను టీటీడీకి విరాళంగా అందించాయి. ఈ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించనున్నారు.

భారత్‌పై 100 శాతం సుంకాలు?.. రష్యా చమురు కొనుగోళ్లపై అమెరికా కీలక బిల్లు!

రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు అమెరికా సిద్ధమవుతోంది. రష్యా నుంచి అధిక మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న భారత్ వంటి దేశాలపై ఏకంగా 100 శాతం వరకు దిగుమతి సుంకాలు (టారిఫ్‌లు) విధించడానికి వీలు కల్పించే కీలక బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభలో మార్గం సుగమమైంది. 'లిండ్సే గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ బిల్లుకు సంబంధించిన కీలక తీర్మానం మంగళవారం స్వల్ప మెజారిటీతో ఆమోదం పొందింది.ప్రతినిధుల సభలో ఈ తీర్మానానికి అనుకూలంగా 214 ఓట్లు, వ్యతిరేకంగా 211 ఓట్లు వచ్చాయి. ఇద్దరు డెమొక్రాట్లు రిపబ్లికన్లతో కలిసి ఓటు వేయడంతో బిల్లు తుది ఓటింగ్‌కు సిద్ధమైంది. బుధవారం ఈ బిల్లుపై తుది ఓటింగ్ జరగనుంది. ఇప్పటికే ఈ బిల్లును అమెరికా సెనేట్ 86-11 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆమోదించింది. దీంతో ప్రతినిధుల సభలో కూడా ఆమోదం పొందితే, ఇది చట్టంగా మారనుంది. ఈ చట్టం అమల్లోకి వస్తే, రష్యా నుంచి అత్యధికంగా చమురు లేదా సహజవాయువును దిగుమతి చేసుకుంటున్న ఐదు దేశాల నుంచి వచ్చే వస్తువులపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లభిస్తుంది.ఈ బిల్లులో ఎక్కడా భారత్ పేరును ప్రత్యక్షంగా ప్రస్తావించలేదు. అయితే, ప్రస్తుతం రష్యా నుంచి అధికంగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల జాబితాలో భారత్ ఉంది. ఈ చట్టం అమల్లోకి వచ్చాక కూడా భారత్ టాప్-5 కొనుగోలుదారుల జాబితాలో కొనసాగితే, ఈ సుంకాల నిబంధన పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉంది. భారత్‌తో పాటు చైనా, అజర్‌బైజాన్, హంగేరి, స్లోవేకియా వంటి దేశాలు కూడా ఈ కేటగిరీలో ఉన్నాయి. అయితే, ఈ సుంకాల నుంచి దేశాలకు మినహాయింపు ఇచ్చే అధికారాన్ని కూడా ఈ బిల్లు అధ్యక్షుడికి కల్పిస్తోంది.ఉక్రెయిన్‌పై యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటున్న రష్యా ఇంధన ఆదాయాన్ని దెబ్బతీయడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని దీని సమర్థకులు చెబుతున్నారు. మరోవైపు, అధ్యక్షుడికి ఇంత విస్తృతమైన టారిఫ్ అధికారాలు ఇవ్వడంపై కొందరు డెమొక్రాట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లు రష్యా నాయకత్వం, ఇంధన రంగం, చమురు రవాణాకు వాడే 'షాడో ఫ్లీట్' నౌకలపై అదనపు ఆంక్షలు విధించడంతో పాటు ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను కూడా పొడిగించనుంది. గురువారం తర్వాత ప్రతినిధుల సభ సమావేశాలు విరామంలోకి వెళ్లనున్న నేపథ్యంలో ఈ బిల్లు భవితవ్యం నేడు తేలిపోనుంది.



విజయ కెరటం
తెలుగు దినపత్రిక
సెప్టెంబర్ | గురువారం | 17 | 2026

నల్లగొండ పట్టణంలోని సున్నిత ప్రాంతాల్లో గణేష్ మండపాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్..

నల్లగొండ:

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని కమ్యూనల్‌గా సున్నితమైన, మిశ్రమ జనాభా ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు.గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. మండపాల వద్ద 24 గంటల పాటు వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని, నిర్వాహకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని, మండపం పరిసరాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు స్పష్టంగా కనిపించే విధంగా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు జియో ట్యాగింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు.అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, విద్యుత్ వైర్లు, స్విచ్ బోర్డులు, జనరేటర్లు తదితరాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద అవసరమైన అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.మైనర్ విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు గైర్హాజరై గణేష్ మండపాల వద్ద ఉండకుండా మండపాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలకు గైర్హాజరై గణేష్ మండపాల వద్ద కనిపించే విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, మండపాల నిర్వాహకుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ పిల్లలు పాఠశాలలు, కళాశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా, చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ కోరారు.మండపాల వద్ద ఏర్పాటు చేసిన సౌండ్ సిస్టమ్‌ను నిబంధనల ప్రకారం మాత్రమే వినియోగించాలని, నిర్ణీత సమయం అనంతరం శబ్ద కాలుష్యాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఎస్పీ తెలిపారు. ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి పాటలు, నినాదాలు లేదా కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.మండపాలకు వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, ఏదైనా సమస్య లేదా అవాంఛనీయ పరిస్థితి తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, వాటిని ఫార్వర్డ్ చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.సున్నిత ప్రాంతాల్లో పోలీసుల నిరంతర నిఘా, పెట్రోలింగ్, బందోబస్తు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని పేర్కొన్నారు.గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో, అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శ్రీ కే. శివరాం రెడ్డి, ఎస్బీ సీఐ నాగరాజు, నల్లగొండ 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నల్లగొండ పట్టణంలోని సున్నిత ప్రాంతాల్లో గణేష్ మండపాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నల్లగొండ: సెప్టెంబర్ 16 విజయ కెరటం ప్రతినిధి

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని కమ్యూనల్‌గా సున్నితమైన, మిశ్రమ జనాభా ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు.గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. మండపాల వద్ద 24 గంటల పాటు వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని, నిర్వాహకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని, మండపం పరిసరాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు స్పష్టంగా కనిపించే విధంగా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు జియో ట్యాగింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు.అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, విద్యుత్ వైర్లు, స్విచ్ బోర్డులు, జనరేటర్లు తదితరాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద అవసరమైన అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.మైనర్ విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు గైర్హాజరై గణేష్ మండపాల వద్ద ఉండకుండా మండపాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలకు గైర్హాజరై గణేష్ మండపాల వద్ద కనిపించే విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, మండపాల నిర్వాహకుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ పిల్లలు పాఠశాలలు, కళాశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా, చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ కోరారు.మండపాల వద్ద ఏర్పాటు చేసిన సౌండ్ సిస్టమ్‌ను నిబంధనల ప్రకారం మాత్రమే వినియోగించాలని, నిర్ణీత సమయం అనంతరం శబ్ద కాలుష్యాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఎస్పీ తెలిపారు. ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి పాటలు, నినాదాలు లేదా కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.మండపాలకు వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, ఏదైనా సమస్య లేదా అవాంఛనీయ పరిస్థితి తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, వాటిని ఫార్వర్డ్ చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.సున్నిత ప్రాంతాల్లో పోలీసుల నిరంతర నిఘా, పెట్రోలింగ్, బందోబస్తు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని పేర్కొన్నారు.గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో, అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శ్రీ కే. శివరాం రెడ్డి, ఎస్బీ సీఐ నాగరాజు, నల్లగొండ 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి: జిల్లా ఎస్పీ





నలగొండ సెప్టెంబర్ 16 విజయ కెరటం ప్రతినిధి

జిల్లా పోలీస్ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ నల్లగొండ: పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేశారు.వర్షాలు కురుస్తున్న సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, పెట్రోలింగ్, ఇతర విధుల్లో సిబ్బంది నిరంతరం విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా వారు సమర్థవంతంగా విధులు నిర్వహించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించడం పోలీస్ శాఖ బాధ్యత అని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వర్షాకాలంలో పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రెయిన్ కోట్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క పోలీస్ సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రక్షణ పరికరాలు తదితరాలను అందుబాటులో ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ.ఆర్. డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐలు సంతోష్, శ్రీను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒకటో వార్డులో మున్సిపల్ మేయర్ వినాయక పూజ మహోత్సవంలో పాల్గొన్నారు

నల్లగొండ సెప్టెంబర్ 16 విజయ కెరటం



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 1వ డివిజన్ పానగల్ పచ్చల సోమేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద వినాయకుడిని నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆలకుంట నాగరాజు (చిట్టి), పలువురు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

నల్లగొండను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తా

మంత్రి కోమటిరెడ్డి సహకారంతో కార్పొరేషన్ మరింత అభివృద్ధి
మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి
అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు
నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ: సెప్టెంబర్ 16 విజయ కెరటం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల స్థానంలో ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ కార్డులను తీసుకువచ్చిందని నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పచ్చల సోమేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డును పంపిణీ చేసిందని పేర్కొన్నారు. రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులుగా డిజిటలైజేషన్ చేసి పంపిణీ చేస్తుందని తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 48 డివిజన్లో మొత్తం 62,853 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తెలిపారు. మూడు రోజుల పాటు అన్ని డివిజన్లో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి సహకారంతో స్మార్ట్ రేషన్ కార్డుల విధానం అమలు చేస్తున్నామని, దీనివల్ల రేషన్ పంపిణీలో పారదర్శకత పెరిగి అవకతవకలకు అడ్డుకట్టపడుతుందని వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ రేషన్ షాపులో బియ్యం తీసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వ హాయంలో రేషన్ కార్డుల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేయగా వాటిని ఎవరు సరిగ్గా తినేవారు కారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఎంతో గర్వకారణమని అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ప్రత్యేక నిధుల ద్వారా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ ను అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.ఇప్పటికే పట్టణంలోని అన్ని డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని, మిగిలిన పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. పానగల్ పచ్చల సోమేశ్వరాలయం నుంచి బైపాస్ రోడ్డు కూడా వేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని రూ.100 కోట్లతో చేపడుతున్న బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ గుట్టల ఫూట్ రోడ్డు పనులు చురుకుగా జరుగుతున్నాయని అన్నారు.దీంతో నల్లగొండను పర్యటకంగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని వెల్లడించారు.స్థానిక కార్పొరేటర్ ఆలకుంట్ల నాగరాజు (చిట్టి) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమీర్ ,ఆర్డీవో అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ వంశీకృష్ణ, తహసిల్దార్ పరశురాములు, పలువురు కార్పొరేటర్లు, వార్డ్ ఆఫీసర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

చిన్నవడ్డేపల్లి చెరువును పరిశీలించిన కమిషనర్ వెంకన్న

వరంగల్ విజయ కెరటం సెప్టెంబర్ 16 :



భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కమిషనర్ వెంకన్న అధికారులను ఆదేశించారు.గణేష్ నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకుని జీడబ్ల్యూఎంసీ అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేశారు.బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ పరిధిలోని చిన్నవడ్డేపల్లి చెరువును జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.చిన్నవడ్డేపల్లి చెరువు నిమజ్జన ప్రాంతంలో రహదారుల పరిస్థితి, పారిశుద్ధ్యం, విద్యుత్ వెలుగులు, భక్తులకు అవసరమైన సౌకర్యాలను కమిషనర్ పరిశీలించారు.చెరువులో పేరుకుపోయిన గుర్రపుడెక్కను వెంటనే తొలగించాలని, నిమజ్జన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.నిమజ్జనం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ స్పష్టం చేశారు. రహదారులను సరిచేయడంతో పాటు పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.అనంతరం దేశాయిపేటలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన కమిషనర్.. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సిబ్బందికి సూచించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ మురుగునీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గణేష్ నిమజ్జనానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

30 శాతం అలవెన్స్ తీసుకుంటూ విధుల్లో నిర్లక్ష్యమా?

రద్దీ రోడ్డుపై వాహనదారుల అవస్థలు.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?

వరంగల్ విజయ కెరటం సెప్టెంబర్ 16:



నగరంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా.. ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలు నిర్వర్తించాల్సిన సిబ్బంది తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హనుమకొండ బస్టాండ్ ప్రాంతంలో నిత్యం భారీగా వాహనాల రాకపోకలు సాగుతుండటంతో ట్రాఫిక్ రద్దీ నెలకొంటోంది. ఇలాంటి సమయంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సిన సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన సమయంలో కొందరు సిబ్బంది వాహనాల్లోనే కూర్చొని ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోవడం, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురికావడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు.ట్రాఫిక్ విభాగంలో పనిచేసే సిబ్బందికి ప్రత్యేక అలవెన్స్ అందుతున్నప్పటికీ.. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ఎందుకు కనిపిస్తోందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అలవెన్స్ తీసుకోవడం మాత్రమే కాదు.. విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వాహనదారులు అంటున్నారు.ఈ ప్రాంతంలో ట్రాఫిక్ పరిస్థితిని అధికారులు స్వయంగా పరిశీలించి, విధుల్లో సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విజయకెరటం
తెలుగు దినపత్రిక

భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభమైన హిందీ పక్షోత్సవాలు--2026





నల్గొండ, సెప్టెంబర్ 16, విజయకేరటం ప్రతినిధి

భారత ఆహార సంస్థ (FCI), నల్గొండ డివిజనల్ కార్యాలయంలో హిందీ పక్షోత్సవాలు--2026 కార్యక్రమాలు నేడు ఘనంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 14 నుంచి సెప్టెంబర్ 30, 2026 వరకు నిర్వహించనున్న ఈ పక్షోత్సవాల్లో ఉద్యోగులలో హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించేందుకు వివిధ పోటీలు, కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమాన్ని డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యాలయ కార్యకలాపాల్లో హిందీ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన ప్రాధాన్యతను వివరించారు. హిందీ పక్షోత్సవాల్లో అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ AGM (QC) డా. రాఘవేంద్ర సింగ్ హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ పక్షోత్సవాల నిర్వహణకు చేస్తున్న అసాధారణమైన కృషిని అభినందిస్తూ, కార్యక్రమాలు విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.హిందీ పక్షోత్సవాల్లో భాగంగా హిందీ నోటింగ్ ఉ డ్రాఫ్టింగ్, ఖాళీల పూరణ, వ్యాసరచన, అనువాదం, హిందీ సినిమా జ్ఞాన-మంచ్, క్విజ్ తదితర పోటీలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 30న బహుమతి ప్రదానోత్సవంతో హిందీ పక్షోత్సవాలు ముగియనున్నాయి. కార్యక్రమంలో సంస్థ మేనేజర్లు కాశిరెడ్డి, పవన్ , ఆదిమల్ల శంకర్ , కలైసెల్వి , సుమలత , ధీరజ్ , రామకృష్ణ ఉద్యోగులు మమత , స్వాతి , సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రూప, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో భూగర్భ జలాల వనరుల సద్వినియోగం పై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది కలెక్టర్

నలగొండ సెప్టెంబర్ 16 విజయ కెరటం

రానున్న జూలై వరకు ఎల్ నినో పరిస్థితులు కొనసాగే అవకాశం ఉన్న దృష్ట్యా భూగర్భ జల వనరుల సద్వినియోగంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భూగర్భ జల వనరుల అంచనా జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు క్లిష్టమైన పరిస్థితులున్న మండలాలు,గ్రామాలు, మరియు ఎక్కువ నీటి వినియోగం ఉన్న మండలాలలో తక్షణమే నీటి సంరక్షణ చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాంటి మండలాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, నీటి నిల్వ కట్టడాలు, సోక్ పిట్ల నిర్మాణం, రీఛార్జ్ బోర్ వేల్ ల నిర్మాణం వంటివి ఏర్పాటు చేయాలని, నీటి వనరులు, భూగర్భ జలవనరులకు ఇబ్బందులు ఉన్న మండలాలలో వాల్టా చట్టం ప్రకారం ఎట్టి పరిస్థితులలో కొత్త బోర్లు వేసేందుకు అనుమతి ఇవ్వవద్దని ఎంపీడీవోలు, తహసిల్దారులను ఆదేశించారు. అలాగే మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో నూతనంగా నిర్మించే గృహాలు, ఇతర కట్టడాలకు తప్పనిసరిగా నీటి నిలువ కట్టడాలు, ప్రత్యేకించి సోక్ పిట్ల నిర్మాణానికి ముందుకొచ్చినట్లయితేనే అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా ప్రజలను చైతన్యం చేయాలని చెప్పారు. ప్రభుత్వ సంస్థల్లో కూడా వాన నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, మున్సిపల్ అధికారులు వారి మున్సిపాలిటీలలో ఈ అంశాన్ని ప్రాధాన్యత అంశంగా తీసుకొని ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవడంతోపాటు, కృత్రిమ భూగర్భ జలాల అధిక వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు .ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి. జ్యోతి కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నల్గొండ జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితి, ఆయా మండలాలలో రాబోయే రోజుల్లో భూగర్భ జలవనరులకు తీవ్ర ఇబ్బందులు కలిగే పరిస్థితులు ,తీసుకోవాల్సినముందు జాగ్రత్త చర్యలు ,నీటి వినియోగం ఎక్కువగా ఉన్న మండలాలు ,భూగర్భ జలాల లభ్యత , గ్రామాలలో నీటి సంరక్షణ, కృత్రిమ భూగర్భ జలాల రీఛార్జి ,నియంత్రణ చర్యలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అక్రమ అరెస్టులు ఖండించండి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల

నల్లగొండ సెప్టెంబర్ 16 విజయ కెరటం ప్రతినిధి

హక్కుల కోసం ఆందోళన చేస్తున్న కార్మికులను ముందస్తు అరెస్టుల పేరుతో అక్రమ అరెస్టులు చేస్తూ నిర్బంధించడాన్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం లు పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అక్రమ అరెస్టులను ఖండిస్తూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయాలని కోరుతూ నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్షలు చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించిన వీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కార్మికుల పోరాట టెంట్ల వద్దకు వచ్చి మీ యొక్క డిమాండ్స్ కనీసం వేతనం 26,000 ఫిక్స్ వేతనం 18000 వృత్తి రక్షణ ఉద్యోగ బీమా వెల్ఫేర్ బోర్డు మల్టీపర్పస్ విధానం రద్దు ఈ డిమాండ్స్ అన్ని న్యాయమైనవి మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ డిమాండ్స్ అన్ని నెరవేరుస్తామని ప్రజల ముందు నిండు బహిరంగ సభల్లో వాగ్దానం చేశారు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన సంబర సంబరాలు చేసుకుంటున్నరే తప్ప కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలుగానే మిగిలిపోయాయి అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మూడు సంవత్సరాల కాలంలో అనేక దఫాలుగా కింది స్థాయి నుండి కమిషనర్ వరకు అనేకమార్లు





మెమోరాండలు ఇచ్చినప్పటికీ పరిష్కారం కాని సందర్భంలో వారి యొక్క నిరసనను తెలియజేయడానికి ఈనెల 8 9 తారీకులలో ఆశా వర్కర్లు అంగన్వాడీలు ఇందిరాపార్కు దగ్గర నిరసనకు బయలు దేరుతుంటే అర్ద రాత్రి ఉగ్రవాదుల పై దాడి చేసినట్టుగా కార్మికుల ఇండ్లలోకి జొరబడి మహిళలు అనే మానవత్వాన్ని మర్చిపోయి అడ్రస్సు తెలవకుండా నిర్బంధించారు. ఈ విధానం సరి కాదని ఇకనైనా డిమాండ్లు నెరవేర్చకపోతే పోలీసు నిర్బంధాన్ని నిరంకుశత్వాన్ని మానుకోకపోతే రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు ఉధృతం అవుతాయి దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ మధ్యకాలంలో ఈ రంగాల ధర్నాలు ఉన్న పోలీసులు కార్మికుల ఇండ్లపై కార్మిక నాయకుల ఇండ్లపై దాడి చేసి ముందస్తు అరెస్టుల పేరుతో అక్రమ అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని అవి మరింత ఉధృతం అవుతాయని హెచ్చరించారు. నిరసన దీక్షల అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ బి శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, ఏర్పుల యాదయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొడిశెట్టి నాగమణి, బి పార్వతి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేశ్వరి, తవిటి వెంకటమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొన్న అంజయ్య, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ, మణెమ్మ వజ్రమ్మ పార్వతమ్మ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మారం దయానంద్ అద్దంకి నరసింహ , సల్వోజు సైదాచారి,సుంకర బోయిన వెంకన్న ,పందుల లింగయ్య గంజి రాజేష్,చెరుకు జానకి అనురాధ నెలగొంద రాసి లింగయ్య ఏ మారయ్య,సల్ల యాదయ్య పజ్జురి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎండి సలీం సిఐటియు జిల్లా కార్యదర్శి

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి -జిల్లా కలెక్టర్

నల్లగొండ సెప్టెంబర్ 16 విజయకేరటం ప్రతినిధి

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ నెల 17 న (గురువారం) నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించనున్న పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ మైదానంలో వేడుకలకు హాజరయ్యే వారికి తాగునీరు, టెంట్లు,కుర్చీల వంటి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు వారి సిబ్బందితో సహా ఉదయం 9.30 గంటలకే పోలీస్ పరేడ్ మైదానంలో హాజరుకావాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, ప్రజాపాలన దినోత్సవం లో భాగంగా ముఖ్య అతిథి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని , అనంతరం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు.అన్ని వేదుకల మాదిరిగానే సంబంధిత శాఖల అధికారులు ప్రజాపాలన దినోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడమే కాకుండా, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ పరేడ్ మైదానంలో నిరంతర విద్యుత్ సరఫరా, పరిశుభ్రత,పబ్లిక్ అడ్రెస్ సిస్టం, ప్రథమ చికిత్స తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రజా పాలన దినోత్సవ ఆహ్వాన పత్రికలను శాసన మండలి చైర్మన్,గౌరవ మంత్రులు,పార్లమెంట్ సభ్యులు,శాసన మండలి,శాసన సభ సభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులందరికీ అందేలా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారిని, ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు,కార్యాలయాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో స్థానిక ప్రజాప్రతినిధులను వేడుకలకు ఆహ్వానించాలని,జాతీయపతాక నిబంధనలు తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పోలీస్ తరపున సమ్మన్ గార్డ్,బందోబస్తు ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయక కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్,డి ఆర్ ఓ దశరథ్, ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, డి ఈ ఓ, డి వై ఈ ఓ సుశీంధర్ రావు, దత్రు నాయక్,మున్సిపల్ కమిషనర్ వంశీ ,తహసీల్దార్ పరుశురాం,ఇతర అధికారులు ఉన్నారు.

పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.



Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528